345)శ్రీ

ప|| ఎంత లేదు నీబత్తి యెరగరా యిందరును । దొంతిబెట్టేవు ప్రియాలు దొరకుదాకాను ॥

చ|| పొరుగాపె పైవలపు పూసేవు నామీద । వరుసల వద్ది కాపె వచ్చుదాకాను ।
సరుస నావంక నీవు చక్క జూచే వప్పటిని । అరసి యవ్వలిపొందు అదనౌదాకాను ॥

చ|| కడవారిపొందు నాతో గసి పుచ్చుకొనే విట్టే । అడరి వారితో మాటలందుదాకాను ।
నడుమ నవ్వులెల్లాను నవ్వేవు యీవేళను । వుడివోనియట్టికాగి లోనరుదాకాను ॥

చ|| పోరచివనితమారు పొదిగేవు నన్ను నిట్టే । చేరి యాపె నిన్ను గూడి చెలగుదాకా ।
యీరీతి శ్రీవేంకటేశ యిట్టె నన్ను గూడితి । కోరిక లన్నియును జేకూరుదాకాను ॥